
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
చిత్తూరు
జిల్లా వార్తలు
ఆదివారం 23 నవంబరు 2025









# గరుడ వాహనంపై శ్రీమహావిష్ణువుగా..

తిరుచానూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శ్రీవారి ప్రియ వాహనమైన గరుడుడిపై లోకమాత ఊరేగారు. శ్రీవారి పాదాలు, సహస్ర లక్ష్మీకాసుల హారంతో ఉత్సవమూర్తిని అలంకరించారు. తన పతి శ్రీమహావిష్ణువు రూపంలో అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. కళాబృందాలు, ప్రదర్శనలు, జీయర్ స్వాముల ప్రబంధ పారాయణం, వేదగోష్ఠి, భక్తుల గోవింద నామస్మరణ మధ్య రాత్రి 7 గంటలకు ప్రారంభమైన గరుడ వాహన సేవ 10.30 గంటల వరకు సాగింది. గరుడుడిపై అమ్మవారిని తిలకించడానికి తరలివచ్చిన భక్తులతో మాడవీధులు, పుష్కరిణి ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ఉదయం సర్వభూపాల వాహనసేవ వైభవంగా జరిగింది. అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాల అనంతరం అద్దాల మండపం నుంచి ఉత్సవర్లను వాహన మండపానికి తీసుకొచ్చి సర్వభూపాల వాహనంపై కొలువుదీర్చారు. దర్బార్ కృష్ణుడి అలంకారంలో తిరుమాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఈ కార్యక్రమాల్లో జియ్యర్ స్వాములు, టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరీంధర్‌నాథ్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్ర, పనబాక లక్ష్మి, సాంబశివరావు, జానకీదేవి పాల్గొన్నారు. అర్చకులు బాబుస్వామి, మణికంఠస్వామి, సూపరింటెండెంట్లు రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, చలపతి, సుబ్బరాయుడు, సుభాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

● **బంగారుతేరుపై త్రిలోక పావని :** గరుడసేవకు ముందు స్వర్ణరథం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా స్నపన తిరుమంజనం అనంతరం అమ్మవారిని శ్రీమహాలక్ష్మిగా అలంకరించి, మధ్యాహ్నం 3.30 గంటలకు ఉత్సవమూర్తిని ఆలయం నుంచి వేంచేపుగా రథ మండపానికి తీసుకొచ్చి స్వర్ణరథంపై కొలువుదీర్చారు. భక్తుల కోలాటాలు, భజన బృందాల నడుమ 4.20 గంటలకు సర్వతేజోమయమైన అమ్మవారు స్వర్ణరథంపై తిరుమాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను సాక్షాత్కరించారు. స్వర్ణరథాన్ని లాగేందుకు మహిళలు పోటీపడ్డారు. అమ్మవారు శ్రీమహాలక్ష్మి రూపాన్ని ధరించి అభయప్రదానం చేశారు.



### ● శ్రీవారి పాదాల ఊరేగింపు

గరుడోత్సవంలో అమ్మవారికి శ్రీవారి పాదాలను అలంకరించడం ఆనవాయితీ. తిరుచానూరులో గరుడసేవ రోజున అమ్మవారికి శ్రీవారు తన గుర్తుగా పాదుకలు పంపుతారని పురాణాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయం నుంచి స్వామివారి స్వర్ణ పాదుకలను తిరుచానూరులోని పసుపు మండపానికి తీసుకొచ్చి అర్చకులు పూజలు చేశారు. అనంతరం మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాలు, భజన బృందాల నడుమ వాటిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. రాత్రి శ్రీవారి పట్టపురాణి పద్మావతీ అమ్మవారు స్వామివారి పాదాలు ధరించి గరుడసేవలో తరించారు.

**బ్రహ్మోత్సవాల్లో నేడు**

- ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం
- మధ్యాహ్నం 12 గంటలకు స్నపన తిరుమంజనం
- రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనం

CTBTA
DATE 23-11-2025
TODAY'S LIVE BIRDS & CHICKEN PRICES
CHITTOOR TIRUPATI BROILER TRADERS ASSOCIATION
టుడే సప్లై రేట్ 115/-
డ్రెస్డ్ స్కిన్‌తో 207/-
రిటైల్ లైవ్ బర్డ్ 140/-
స్కిన్‌లెస్ 232/-

వెంకటరమణ
హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా|| సి.వెంకటరమణ
ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
సంపూర్ణ గుండె చికిత్స
ఇసిజి, 2డి ఎకో & కలర్ డాప్లర్
పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు
టియం.టి, హోల్టర్
ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టీ
పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
వెంటిలేటర్ సదుపాయం
24 గం|| ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా|| ఆర్.నిరుపమ
ఎం.బి.బి.ఎస్., డిజిఓ
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL
24 గంటలు ఎమర్జెన్సీ, ICU
Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room

# మహిళలు స్వయం ప్రకాశకులుగా ఎదగాలి

● నారా భువనేశ్వరి



స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో మహిళలతో భువనేశ్వరి

కుప్పం/కుప్పం రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఒకరి మీద ఆధారపడే అవసరం లేకుండా స్వయంప్రకాశకులుగా ఎదగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆకాంక్షించారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం సాయంత్రం ఆమె, పీఈఎస్ వైద్య కళాశాల ఆడిటోరియంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు తరఫున 48 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 30 మంది పేదలకు తోపుడు బండ్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారి ఆసక్తులు, ఉపాధికోసం ఎంచుకున్న మార్గాల గురించి ఆరా తీశారు. చురుగా, చైతన్యవంతంగా ఉన్న మహిళలను భుజం తట్టి ప్రశంసించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టు తరఫున కుప్పంలో స్కిల్ డెవలప్‌మెంట్ పథకం ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కేవలం కుట్టు శిక్షణ మాత్రమే కాకుండా పలు అంశాల్లో మహిళల ఆసక్తిని బట్టి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇలా కుట్టు శిక్షణ పొందిన మహిళలకు, ప్రస్తుతం కుట్టు మిషన్లను కూడా ఉచితంగా పంపిణీ చేశామని చెప్పారు. అలాగే పేదలైన చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను పంపిణీ చేశామన్నారు.ఇంకా కూడా ట్రస్టు ద్వారా అనేక స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించి, స్వయం ఉపాధిలో మహిళలకు చేయూతనందిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు కుప్పం మండలం నాయనూరు, దాసేగౌనూరులో గ్రామాలలో మహిళలతో ముఖాముఖిలో పాల్గొన్న ఆమె, వారిలో స్ఫూర్తి నింపే ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం కూడా మహిళలు స్వయం శక్తులుగా ఎదగాలన్నదే అన్నారు.అంతకుముందు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను భువనేశ్వరి సందర్శించారు. టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్.మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారికి నామకరణం



చిన్నారి భువనేశ్వరితో నారా భువనేశ్వరి

నారా భువనేశ్వరి తన పేరుతోనే ఒక చిన్నారికి నామకరణం చేశారు. కుప్పం నియోజకవర్గ వన్యకుల క్షత్రియ యువత అధ్యక్షుడు సతీశ్, సత్య దంపతుల ద్వితీయ కుమార్తె నారా భువనేశ్వరి జన్మ నక్షత్రమైన పూర్వాషాఢ నక్షత్రంలో జన్మించినట్లు వారికి పురోహితుడు తెలిపారు. దీంతో ఆ చిన్నారిని దంపతులు కుప్పం పర్యటనలో ఉన్న ఆమె వద్దకు శనివారం తీసుకువచ్చి నామకరణం చేయాల్సిందిగా కోరారు. దంపతుల కోరిక మేరకు చిన్నారికి భువనేశ్వరి అని నామకరణం చేశారు.



# ఏనుగుల కట్టడికి ఇదే సరైన సమయం

- పులిచెర్ల మండలం నుంచి వెళ్లిన ఏనుగులు దేవరకొండ బీట్‌లో సంచారం
- ఇరు జిల్లాల అటవీశాఖ అధికారులు సమన్వయంతో స్పందిస్తే పరిష్కారం

కల్లూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలంలో మూడేళ్లుగా పంటలను ధ్వంసం చేస్తున్న ఏనుగుల మంద ఐదు రోజుల క్రితం మండలాన్ని వీడాయి. తిరుపతి జిల్లా అడవుల వైపు వెళుతున్న ఏనుగుల మంద మళ్లీ మళ్లీ తిరిగి పులిచెర్ల మండలం వైపే చూస్తున్నాయి. భాకరాపేట అడవి వైపు వెళుతున్న ఏనుగుల మంద తిరిగిరావని ప్రజలు ఆశించినా తిరుపతి జిల్లా అటవీశాఖ సిబ్బంది మళ్లించడంతో ఏనుగుల మంద మళ్లీ తిరిగి ఇటువైపే వస్తున్నాయి. దీనిపై చిత్తూరు, తిరుపతి జిల్లాల అటవీశాఖ అధికారులు సమన్వయంతో పని చేసి తలకోన అడవి వైపు ఏనుగులను మళ్లిస్తే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు భావిస్తున్నారు. మూడేళ్లుగా పులిచెర్ల మండలంలో జరిగిన ఏనుగుల దాడుల్లో పంటలకు అపారనష్టం వాటిల్లింది.కొన్ని నెలలుగా పంటలను ధ్వంసం చేస్తున్న 16 ఏనుగుల మంద మూడు రోజుల క్రితం గడ్డంవారిపల్లి పంచాయతీ సరిహద్దు నుంచి తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలంలోకి చేరుకున్నాయి. అక్కడ పంటలను ధ్వంసం చేసిన ఏనుగుల మంద ప్రస్తుతం భాకరాపేట రేంజ్ పరిధిలోని దేవరకొండ బీట్ తుమ్మలచేను దగ్గర తిష్ట వేశాయి. అక్కడున్న ఏనుగులను అటవీశాఖ సిబ్బంది ఇటువైపు మళ్లించకుండా తలకోన వైపు మళ్లిస్తే ఏనుగులు తిరిగి వచ్చే అవకాశాలు తగ్గుతాయి. తలకోన నుంచి కోడూరు వరకు ఉన్న అటవీ ప్రాంతంలో ఏనుగులకు అత్యంత ఇష్టమైన వెదురు పొదలు అధికంగా ఉన్నాయి. దీంతో ఏనుగుల మంద వెదుర్లను తింటూ అక్కడే శాశ్వతంగా ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అలా కాకుండా ఏనుగుల మందను కళ్యాణి డ్యాం వైపు మళ్లిస్తే అటు నుంచి భీమవరం మార్గంలో తిరిగి పులిచెర్ల మండలంలోకి చేరుకుంటాయి. దీంతో ఈ మండలంలో పంటలపై ఏనుగుల గుంపు దాడులు మళ్లీ మొదటికొస్తాయి.చిత్తూరు, తిరుపతి జిల్లాల అటవీశాఖ అధికారులు స్పందించి ఉమ్మడి ప్రణాళికలతో ఏనుగుల బెడద నుంచి పంటలను కాపాడాలని, ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

### కుప్పం, పులిచెర్ల మండలాల్లో సోలార్ కంచె ఏర్పాటు!

చిత్తూరు సెంట్రల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఏనుగుల తాకిడిని నివారించడానికి రెండు మండలాల్లో సోలార్ కంచె వేయడానికి అటవీ శాఖ సిద్ధమైంది. కుప్పం, పులిచెర్ల మండలాల్లో హ్యాంగింగ్ సోలార్ కంచెను ఏర్పాటు చేయనున్నారు. కుప్పం అటవీ ప్రాంత పరిధిలో నాలుగు కిలో మీటర్లు, పులిచెర్ల మండలం అటవీ ప్రాంత పరిధిలో ఐదు కిలో మీటర్ల చొప్పున మొత్తం 9 కిలో మీటర్లు మేర హ్యాంగింగ్ సోలార్ కంచె ఏర్పాటుకు అవసరమైన టెండర్లను త్వరలో పిలవనున్నారు. ఇదిలా ఉండగా పెనుమూరు మండలం కలిగిరి కొండ కింద పర్యాటక కేంద్రం అభివృద్ధిలో భాగంగా అటవీ శాఖ ద్వారా నగరవనం ఏర్పాటుకు రాష్ట్ర అటవీ శాఖ రూ.1.40 కోట్లు మంజూరు చేసింది. దీంతో పాటు కలెక్టరేట్ సమీపంలోని నగరవనంలో అభివృద్ధి పనుల నిమిత్తం మరో రూ.15 లక్షలు మంజూరయ్యాయి.ఈ నిధులను గార్డెనింగ్, పాగోడా (రౌండ్ షెడ్స్), సీసీ కెమెరాల ఏర్పాటుకు వాడుకోనున్నారు. వారం రోజుల్లో మంజూరైన పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నారు.

### నేడు జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పోటీలు

చిత్తూరు సెంట్రల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం చిత్తూరులోని ఆర్కే ఇంటర్నేషనల్ స్కూల్లో జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జేవీవీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ శివప్రసాద్, యుగంధర్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదువుతున్న 171 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

### గ్యాస్ ఏజెన్సీకి రూ.10వేల జరిమానా

చిత్తూరు కలెక్టరేట్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వినియోగదారుడి వద్ద గ్యాస్ సిలిండర్‌కు అధిక ధర వసూలు చేసిన పుంగనూరులోని వీరభద్ర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీకి రూ. 10వేల జరిమానా విధించాలని డీఎస్వో శంకరన్‌ను కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీపై ఇటీవల ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తోంది. అందులో పలువురు వినియోగదారులు వీరభద్ర ఏజెన్సీ బాయ్స్ సిలిండర్‌కు రూ.50 చొప్పున వసూలు చేస్తున్నారని, దీనిపై ఏజెన్సీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ ఆధారంగా ఏజెన్సీకి రూ.50వేల జరిమానాకు కలెక్టర్ ఆదేశించారు. దీంతో ఆ ఏజెన్సీ నిర్వాహకుడితో పాటు గ్యాస్ డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం కలెక్టర్‌ను కలిసి ఇందుకు బాధ్యులైన బాయ్స్‌ను తొలగించామని వివరించారు. తొలి తప్పుగా భావించి జరిమానా మొత్తాన్ని తగ్గించాలని కోరడంతో జరిమానాను రూ. 50వేల నుంచి రూ. 10 వేలకు తగ్గించారు. మరోసారి ఇలా జరిగితే ఏజెన్సీ లైసెన్స్‌ను రద్దు చేయడంతో పాటు నిర్వాహకులపై చట్టపర చర్యలు తీసుకోవాలని డీఎస్వోను కలెక్టర్ ఆదేశించారు.

### రెవెన్యూ కార్యాలయాల మరమ్మతుకు రూ.60 లక్షల మంజూరు

చిత్తూరు కలెక్టరేట్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): 16 తహసీల్దార్ కార్యాలయాలను మరమ్మతు చేసేందుకు రూ. 60 లక్షలను మంజూరు చేసినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు.ఎస్ఆర్‌పురం, యాదమరి, గుడిపాల, చిత్తూరు అర్బన్, సోమల, పూతలపట్టు, పుంగనూరు,వి.కోట, సదుం, బైరెడ్డిపల్లె, చౌడేపల్లె, గంగవరం, నింద్ర, విజయపురం, ఐరాల, బంగారుపాళ్యం తహసీల్దార్ కార్యాలయాలకు మరమ్మతులు చేపడతామన్నారు.పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం వారితో అంచనాలు తయారు చేశామన్నారు. నిర్మాణ స్థాయిని బట్టి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎంబుక్‌లో నమోదు చేసి వారిచ్చే నివేదికల ఆధారంగా విడతల వారీగా నిధులను విడుదల చేస్తామని తెలిపారు.



ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు





కుమార్ - అరుణాచలం (ఫైల్ ఫొటోలు)

### బస్సు ఢీకొని ఇద్దరి మృతి

● ఒకరికి తీవ్ర గాయాలు

గంగాధర నెల్లూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : గంగాధర నెల్లూరు మండలం ఎట్టేరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మరణించగా ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సీఐ వాసంతి కథనం మేరకు.... ఈఆర్ కండ్రిగ దళితవాడకు చెందిన కుమార్(50), కోటాగారం దళితవాడకు చెందిన అరుణాచలం(65), దేశయ్య(55) ఓ ద్విచక్ర వాహనంలో శనివారం చిత్తూరు-పుత్తూరు రహదారిలోని మోతరంగనపల్లె వద్ద వెళుతుండగా చిత్తూరు వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో కుమార్, అరుణాచలం అక్కడికక్కడే మృతి చెందగా దేశయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని స్థానికులు చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

### జిల్లావ్యాప్తంగా వర్షాలు

చిత్తూరు కలెక్టరేట్,నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ద్రోణి ప్రభావంతో గడిచిన 24 గంటల్లో జిల్లావ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. సరాసరి 12.4 మిమీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా పెనుమూరులో 27.6, అత్యల్పంగా కుప్పంలో 2.4మిమీ వర్షం కురిసింది.మండలాల వారీగా.. తవణంపల్లెలో 26, నింద్రలో 24.2, ఎస్ఆర్‌పురంలో 22.8, సదుంలో 21.2,రొంపిచెర్లలో 20.2, వెదురుకుప్పంలో 19.4, నగరిలో 17.2, సోమలలో 16.8, గంగవరంలో 16.6, పూతలపట్టులో 15.6, గుడిపాలలో 15.2, శాంతిపురంలో 12,4, పుంగనూరులో 12, పెద్దపంజాణిలో 10.8, యాదమరిలో 10.6, విజయపురంలో 9.6, చౌడేపల్లెలో 9, పలమనేరు,పులిచెర్ల మండలాల్లో 8.4, కార్వేటినగరంలో 7.6, చిత్తూరు అర్బన్‌లో 7.4,ఐరాల, గంగాధరనెల్లూరు మండలాల్లో 7.2, వి.కోటలో 7, గుడుపల్లెలో 6.8, రామకుప్పంలో 6.4, బంగారుపాళ్యంలో 6, చిత్తూరు రూరల్‌లో 5.8, పాలసముద్రంలో 5.4, బైరెడ్డిపల్లెలో4.2 మిమీ వర్షపాతం నమోదైంది.

### రేపటినుంచి ‘రైతన్నా మీ కోసం’

చిత్తూరు కలెక్టరేట్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని ఈ నెల 24 నుంచి 29వరకు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.శనివారం తన క్యాంపు కార్యాలయం నుంచి ఈ కార్యక్రమ నిర్వహణపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, పశు సంవర్థక, మత్స్యశాఖల సిబ్బంది, వీఆర్వో, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్, ఆదర్శ రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యులు, నీటి వినియోగదారుల సంఘ సభ్యులు, మార్కెటింగ్ సభ్యులు కలిసి ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం లేఖను అందించాలన్నారు. వ్యవసాయంలో పంచ సూత్రాల అమలు ద్వారా రైతులకు కలిగే మేలుపై ఇంటింటికి వెళ్లిప్రజా ప్రతినిధులు, అధికారులు వివరించనున్నట్లు చెప్పారు. నీటి భద్రతలో భాగంగా భూగర్భ జలాలు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల కలిగే లాభాలను వివరించాలన్నారు. వ్యవసాయంలో వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి సేద్యం గురించి వివరించాలన్నారు. డ్రోన్ వినియోగం, యాంత్రీకరణ, టెక్నాలజీ గురించి వివరించాలన్నారు. వ్యవసాయశాఖచే తయారు చేసిన ఫార్మర్స్ యాప్‌తో ప్రతి రైతుకూ చేరువ కావాలన్నారు. ప్రతి రైతూ ఈ కార్యక్రమంలో పాల్గొని సూచనలు, సలహాలను ఇవ్వాలన్నారు. డిసెంబరు 3న రైతుసేవా కేంద్రాల పరిధిలో వర్కుషాపులు నిర్వహిస్తామని వివరించారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు సాంకేతిక శిక్షణ



శిక్షణ పొందుతున్న విద్యార్థులు

కుప్పం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కుప్పంలోని వైసీ జేమ్స్ యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో శనివారం ఏఐఐతః ఇండస్ట్రియల్ ఎక్స్‌ప్లోర్ వర్క్‌షాప్ నిర్వహించారు. అడాస్ గాడ్జెట్లు, ఫ్లయింగ్ కార్ టెక్నాలజీ, రాడార్-లిడార్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ సెన్సర్లు, ఐవోటీ ప్రాజెక్టులు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ లెర్నింగ్ వంటి భవిష్యత్తు పరిశ్రమలకు సంబంధించిన సాంకేతిక అంశాలపై ప్రత్యక్ష అవగాహన కలిగించారు. కోడింగ్, మైక్రో కంట్రోలర్ ప్రాక్టికల్స్, సెన్సర్ డేటా విశ్లేషణ, స్మార్ట్ మొబిలిటీ అప్లికేషన్లపై విద్యార్థులు హ్యాండ్స్ ఆన్ సెషన్స్‌లో పాల్గొన్నారు. అదనంగా సైబర్ సెక్యూరిటీ అవగాహన, రోడ్ సేఫ్టీ విద్య, నేటి ఐటీ పరిశ్రమలో అవసరమైన ముఖ్య నైపుణ్యాలపై ప్రత్యేక మార్గదర్శనం అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.రామకృష్ణారావు సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ అండ్ సపోర్ట్ మెంబర్స్ వీసీ.మహేంద్ర, ఆర్.కిషోర్ కుమార్, ఎల్.అమర్‌నాథ్, ఎం.లక్ష్మణ్, సాదిక జాఫర్, కళాశాల ఫ్యాకల్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిగానిపల్లె పాఠశాల తనిఖీ



పాఠశాలలో పరిశీలిస్తున్న డీవైఈవో ఇందిర

గుడుపల్లె, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలం పరిధి కోడిగానిపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను డీవైఈవో ఇందిర శనివారం తనిఖీ చేశారు. శుక్రవారం ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి విద్యార్థి శాంతి పాఠశాలలోని పై కప్పు పెచ్చులూడి స్వల్పంగా గాయపడింది. గాయపడిన విద్యార్థి శాంతి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం పాఠశాల భవనాలను పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మండలంలోని అన్ని పాఠశాలను తనిఖీ చేసి వాటి స్థితిగతులపై తనకు నివేదిక ఇవ్వాలని ఎంఈవోలను డీవైఈవో ఇందిర కోరారు. అనంతరం పలు పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో-1 శ్రీదేవి, ఎంఈవో-2 లక్ష్మయ్య, క్లస్టర్ హెచ్‌ఎం రాజేంద్రనాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని కలిసిన ఉపాధ్యాయులు



గుడుపల్లె, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కుప్పం నియోజకవర్గంలోని పలువురు ఉపాధ్యాయులు శనివారం శాంతిపురం మండలం కడపల్లెలోని చంద్రబాబు నాయుడు నివాసంలో నారా భువనేశ్వరిని కలిశారు. పాఠశాలకు కొత్తగా ఉపాధ్యాయులను నియమించినందుకు వారు సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నారా భువనేశ్వరిలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గుడుపల్లె ఎంఈవో లక్ష్మయ్య, కుప్పం ఎంఈవో రాజారామ్, శాంతిపురం ఎంఈవో వీరపాండ్యన్, నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వర కుమార్, నోబెల్ టీచర్స్ అసోసియేషన్ కుప్పం అధ్యక్షులు శ్రీరామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి కొలమాసనపల్లె విద్యార్థి



విష్ణువర్ధన్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

పలమనేరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవం రోజున అమరావతిలో జరగబోయే మాక్ అసెంబ్లీకి పలమనేరు మండలం కొలమాసపల్లె జడ్పీ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి విష్ణువర్ధన్ ఎంపికైనట్లు హెచ్‌ఎం ధర్మేంద్ర తెలిపారు. ఈ మేరకు శనివారం అమరావతి నుంచి పిలుపు వచ్చినట్లు తెలిపారు. నవంబరు 26న అమరావతిలో జరిగే మాక్ అసెంబ్లీకి పలమనేరు నియోజకవర్గం నుంచి ఎంపికైన విష్ణువర్ధన్ ను హైస్కూల్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పత్తిపాటి రవి, మురగయ్య లతోపాటు గ్రామస్తులు అభినందించారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారు మెసర్స్ శ్రీరాంసిటి యూనియన్ ఫైనాన్స్ లి. పలమనేరు బ్రాంచ్ మేనేజర్ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖల స్థిరాస్తి J.Subramanyam, S/o. K.Chinna Beerappa, Residing at Kaminayanipalli Village, Lakkanapalli Post, Baireddipalli Mandal, Chittoor District, A.P. గారికి చెందిన ఆస్తి అని సదరు ఆస్తిని రిజిస్టరు తనఖా చేయించుకుని సదరు J.Subramanyam, S/o. K.Chinna Beerappa గారికి రుణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారము సంబంధించి ఈ క్రింది కనిన షెడ్యూల్ దాఖలా ఆస్తుల పై ఎటువంటి ఋణాలు, ధార్మీలు, క్లైములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి 7 దినములలోగా క్రింది కనిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియచేయ గలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

**SCHEDULE OF PROPERTY** : Chittoor District, Palamaner Sub - District, Chittoor Z.P, Baireddipalli Mandal and Mandal Parishad, Baireddipalli Gram Panchayath, Baireddipalli Revenue Village, 4th Ward, BC Colony, Near Lakkanapalli Road bearing Sy.No. 54-5, Ac. 2.32 cents in this vacant site. **Measurements:** East - West 60 Feet or 18.288 Mtrs, North - South 21 Feet or 6.401 Mtrs. **SITUATED WITHIN THE FOLLOWING BOUNDARIES:**- East Road leading to Kadapanatham to Sankarrayalapeta, West : Agriculture land of V.Reddeppa, North : Agriculture land of V.Reddeppa, South Site of S.A.Kursheed bee.

కె. లక్ష్మీపతి., బికాం., ఎల్.ఎల్.బి.,
అడ్వకేట్, పలమనేరు. సెల్: 9440559356.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా : చిత్తూరు జిల్లా వి.కోట మండలం, వి.కోట రెవిన్యూ గ్రామము, సర్వే నెం. 159లో గల కార్ట్ ట్రాక్ రోడ్డు ఎస్.ఎ. జాకిర్, S/o ఎస్.ఎ. అమీర్‌జాన్, భూములకు 1920/1980 నందు ఏర్పాటు చేయడము జరిగినది. సదరు రోడ్డు కొలతలు తూ-ప 14 అడుగులు, ఉ-ద : 121 అడుగులు. అలాగే ఉ-ద : టర్నింగ్‌లో 14X29 1/2 అడుగులు మొత్తం 14X150 1/2 అడుగులు రోడ్డు నాయకనేరి రోడ్డుకు అనుసంధానమైన ఎస్.ఎ.జాకిర్‌కు జాగాతో సహా సంపూర్ణ హక్కులతో చెందును. సదరు హక్కులు గౌరవ Civil Judge గారు (జూనియర్ డివిజన్) పలమనేరు కోర్టు నందు O.S.No.258 of 2024 కేసులో లోక్ అదాలత్ అవార్డు తేది : 05-07-2025 ద్వారా ఎస్.ఎ. జాకిర్ వారికి అనుకూలముగా అవార్డు అయినది.

**C.S.IBRAHIM,** M.A. LLB
అడ్వకేట్, పలమనేరు.

## ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం

పలమనేరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక పలమనేరు ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్‌సీసీ దినోత్సవాన్ని దేశభక్తి గేయాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు ఎన్‌సీసీ గీతాన్ని ఆలపించి, కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ నందీశ్వరయ్య, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ బాలాజీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభయాంజనేయుడికి ప్రత్యేక పూజలు



శ్రీరంగరాజపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌పురం మండలం సింధురాజపురం గ్రామంలో కొలువైన అభయాంజ నేయస్వామి ఆలయ ఐదో వార్షికోత్సవం ఘ నంగా నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక పూలతో అలంకరించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారికి ఆచార్య కృష్ణానందస్వామి, పుండరీకవరద స్వామివారు ప్రత్యేక పూజలు చేశారు.

## యువగళం సభ్యుల అభినందనలు



యువగళం సభ్యులతో కలిసి కేక్ కట్ చేస్తున్న భువనేశ్వరి

కుప్పం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నారా భువనేశ్వరి ప్రతిష్ఠాత్మక డిస్టింగ్విస్ట్ ఫెలోషిప్ 2025, గోల్డెన్ పీకాక్ అవార్డులు అందుకున్న నేపథ్యంలో టీడీపీ యువగళం సభ్యులు శనివారం ఆమెను కలిసి అభినందనలు తెలిపారు. కడపల్లెలోని స్వగృహం వద్ద భువనేశ్వరిచే కేక్ కట్ చేయించి సంబరాలు జరిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతోపాటు స్వయం కృషి, రాష్ట్ర ప్రజల ఆశీస్సులు, కంపెనీ సహచరుల వల్లనే ఈ అవార్డులు తనకు దక్కాయని తెలిపారు. తనను అభినందించిన యువగళం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడులు తగ్గించుకోవాలి



సోమలలో పంటను పరిశీలిస్తున్న అధికారులు

సోమల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులతో పెట్టుబడులు తగ్గించుకొని ఆదాయం పొందాలని పుంగనూరు ఏడీఏ శివకుమార్ రాజు తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పుంగనూరు డివిజన్‌స్థాయి లోని ఆరు మండలాల రైతులకు ప్రకృతి సేద్యంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయ సాగుపై ఆసక్తి చూపుతున్నాయన్నారు. రైతులు రసాయనిక ఎరువుల వినియోగానికి స్వస్తి చెప్పి ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించేందుకు ఆర్ఎస్‌కేలు, వ్యవసాయశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా ప్రాజెక్ట్ అధికారి వాసు మాట్లాడుతూ వీఏఏలు రైతుల పొలాల వద్దకు వెళ్లి ప్రకృతి సేద్యంతో పంటలు సాగు పద్ధతులు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో సోమల వ్యవసాయాధికారి సుధాకర్, ఎన్ఎఫ్ఏ ఫైజున్నీషా, ఎన్ఎఫ్ఎంటీలు రెడ్డికుమారి, రమేష్, ఐసీటీ పవన్, ఎస్‌డీఏ రెడ్డిరాణి, పుంగనూరు, చౌడేపల్లె, సోమల, రొంపిచెర్ల, సదుం, చౌడేపల్లె రైతు సేవాకేంద్రాల వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## స్వామిత్వపై అవగాహన అవసరం



స్వామిత్వ పత్రాలను అందజేస్తున్న ఎంపీడీవో ప్రసాద్

సోమల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న స్వామిత్వపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో జీవీఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక సచివాలయంలో స్వామిత్ర గ్రామసభ సర్పంచి రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురికి భూ హక్కు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి విశ్వమాలిని, వీఆర్వో సురేశ్‌బాబు, సింగిల్‌విండో అధ్యక్షుడు శివశంకర్, సోమల టీడీపీ అధ్యక్షుడు మహేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సహాయ పరికరాల కోసం నమోదు

చౌడేపల్లె, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సహాయ పరికరాల కోసం ప్రత్యేక ప్రతిభావంతులు నమోదు చేసుకోవాలని ఏవో షబ్బీర్ అహ్మద్ ఓ ప్రకటలో శనివారం పేర్కొన్నారు. 23న సదుం మండలం హైస్కూల్‌లో జరిగే వికలాంగులకు, వృద్ధులకు సహాయ పరికరాల కోసం వారి యూడీఐడీ , ఆధార్ కార్డు, 4 ఫొటోలు, సెల్ ఫోన్ తీసుకొని రావాలన్నారు. సహాయ పరికరాలు కావాల్సిన వ్యక్తులు నమోదు చేసుకోవాలని సూచించారు.


## పక్కా ఇళ్ల కోసం 30లోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి




నేతలతో సమావేశమైన ఎంపీడీవో లక్ష్మీకాంత్

రామకుప్పం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస యోజన కింద పక్కా ఇళ్ల మంజూరు కోసం అర్హులైన లబ్ధిదారులు ఈనెల 30లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రామకుప్పం ఎంపీడీవో లక్ష్మీకాంత్ తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి ఇతర నేలతో సమావేశమై పక్కాఇళ్లు మంజూరు, దివ్యాంగుల సహాయ పరికారాల ఎంపిక శిబిరంపై చర్చించారు. ఈ ందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కాఇళ్ళ కోసం రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు లబ్దిదారులు రిజిస్ట్రేషను కోసం బియ్యంకార్డు, ఆధార్‌కార్డులు తీసుకెళ్ళాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈనెల 26న శాంతిపురం మండలం మఠం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో దివ్యాంగుల సహాయపరికారాల ఎంపిక శిబిరం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని దివ్యాంగులు శిబిరానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.


## ఎస్టీయూ శాంతిపురం మండలశాఖ ఎన్నిక



ఉమాపతి



వీరభద్ర



రాధాకృష్ణ

శాంతిపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎస్టీయూ శాంతిపురం మండల కొత్త కార్యవర్గం ఎన్నికలు శనివారం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగాయి. అధ్యక్షుడిగా రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా ఉమాపతి, వీరభద్ర, ఆర్థిక కార్యదర్శిగా చంద్రశేఖర్‌నాయుడు,సహాధ్యక్షులుగా భాస్కర్, రత్నారెడ్డి, ఉపాధ్యక్షులుగా అశోక్, రవళి, భానుచంద్ర, మనోహర్‌లు ఎన్నికయ్యారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా

**● సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి**



లింగాపురం వద్ద సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

వి.కోట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం కోసం ప్రభుత్వం అవసరమైన చోట అదనపు సబ్ స్టేషన్లు నిర్మించి లోఓల్టేజీ సమస్యను పూర్తిగా నివారిస్తోందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి అన్నారు. శనివారం వి.కోట మండల పరిధిలో ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేశారు. వి.కోట మండలం రెస్కో పరిధిలోని బోయచిన్నాగనపల్లె పంచాయతీ లింగాపురం వద్ద రూ. 6 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33-11 కేవీ సబ్ స్టేషన్‌ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సబ్ స్టేషన్ అందుబాటులోకి రావడంతో చింతమాకులపల్లె, బోయచిన్నాగపల్లె పంచాయతీల పరిధి గ్రామాలో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. అలాగే గృహ అవసరాల కోసం నిరంతరాయంగా సరఫరా ఉంటుందన్నారు. రెస్కో పరిధిలో ఏదైనా సమస్యలు ఉంటే వినియోగదారులు తమ దృష్టికి తీసుకురావాలని రెస్కో ఛైర్మన్ ప్రతాప్ అన్నారు. అనంతరం సుద్దులకుప్పం రోడ్డు పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమిపూజ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వేర్‌హౌస్, ఇరిగేషన్ డైరెక్టర్లు రంగనాథ్, గజేంద్ర, ఏఎంసీ ఛైర్మన్ రాజన్న, మాజీ ఛైర్మన్ రామచంద్రనాయుడు, మండల టీడీపీ అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, డైరెక్టర్ చంద్రారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు హరినాథరెడ్డి, నారాయణస్వామి, ఎండి సోమశేఖర్, ఎస్ఈ ఇస్మాయిల్, సీఈ సాగర్, డీఈలు శ్రీనివాసమూర్తి, భాస్కర్‌నాయుడు, ఏడీఈ జీవన్‌కుమార్, సర్పంచులు దామోదర్, విశ్వనాథ్, విష్ణు, శివకుమార్, జయప్ప, టీడీపీ నేతలు చౌడప్ప, సుబ్బన్న, ధీరజ్, శబరీష్, సతీష్, భక్తా, శంకరప్ప, సుబ్రమణ్యంగౌడు, రాంబాబు, రఘు, సుబ్రమణ్యంశెట్టి, సుబ్రమణి, గజేంద్ర, బాబునాయుడు, మణికంఠ, తహసిల్దార్ ఉదయ్ సంతోష్, డిప్యూటీ ఎంపీడీవో భాస్కర్, ఏఈ శ్రీనివాస్ ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టీడీపీలోకి భారీగా ముస్లింల చేరిక



పసుపు కండువాతో టీడీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

వి.కోట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వి.కోట మండల పరిధిలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా నేతలు వలస వచ్చారు. వి.కోట వైస్ సర్పంచ్ అక్మల్ బాషా, ఆయన సతీమణి, ఎంపీటీసీ రిజ్వానాబేగం, వైసీపీ సీనియర్ నేత ఏ.కే.ఖలీల్, వార్డు సభ్యులు సనావుల్లా సహా సుమారు వంద మందికి పైగా ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. శనివారం ఎగువ వీధిలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన అమరనాథరెడ్డికి స్థానిక టీడీపీ నేతలు, ముస్లిం, మైనారిటీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేదికపై పార్టీలో చేరిన నేతలకు పసుపు కండువాలు వేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమరనాథరెడ్డి మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే ముస్లిం, మైనారిటీల అభివృద్ధి జరిగిందన్నారు. వైసీపీని వీడి పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఏ అ వసరం వచ్చినా పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వేర్‌హౌస్ డైరెక్టర్ రంగనాథ్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ రామచంద్రనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు నాసీర్, మండల తెలుగు యువత అధ్యక్షులు ధీరజ్, యూనిట్ ఇన్‌చార్జ్ శబరీష్, పీఏసీఎస్ అధ్యక్షులు నారాయణస్వామి, హరినాథరెడ్డి, సీనియర్ నాయకులు సుబ్బన్న, చౌడప్ప, ఇక్బాల్, రుహుల్లా, ఖాజాపీర్, మూస్సా, గౌస్‌పీర్, ఉమ్మర్, అకీల్అహ్మద్, ఇక్బాల్ బాష, జనార్ధన్‌రెడ్డి, రు తదితరులు ఉన్నారు.

## ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి

గంగవరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి):ఉపాధి అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్‌వీ రమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మదర్‌థెరీసా కళాశాలలో 21 కంపెనీల ప్రతినిధులతో విద్యార్థులకు మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ, పీజీ స్థాయిలో చదువులు పూర్తిచేసి చాలామంది ఉద్యోగాల కోసం దూరప్రాంతాలకు వెళ్తుండటం మనం చూస్తూనే ఉన్నామన్నారు. ముఖ్యంగా కళాశాల స్థాయిలో యాజమాన్యం తరఫున నిర్వహించే ఇలాంటి మెగా జాబ్‌మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 1740 మంది విద్యార్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు . ఎంపికైన వారి వివరాలు రెండు రోజుల్లో ప్రకటిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి, పలువురు అధ్యాపకులు, కంపెనీల నిర్వాహకులు పాల్గొన్నారు.

## వన వేణుగోపాలుడికి క్షీరాభిషేకం

వెదురుకుప్పం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): దేవరగుడిపల్లె -ఆడారెడ్డిపల్లె సమీపంలో కొలువైన వన వేణుగోపాలస్వామికి శనివారం శాస్త్రోక్తంగా క్షీరాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చన, ప్రత్యేక పూ జలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఏర్పాట్లను ఆలయ ప్రధాన కార్యనిర్వాహకులు శివకుమార్ పర్యవేక్షించారు.

## ఎట్టకేలకు అందుబాటులోకి నీటిశుద్ధి కేంద్రాలు

సోమల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సోమల పట్టణంలోని స్వయంభేశ్వరస్వామి ఆలయం, బస్టాండు ప్రాంతాల్లోని ఆర్వో ప్లాంట్లు గత 20 రోజులుగా మరమ్మతులకు గురై తాళం వేశారు. ఈక్రమంలోనే ఆంధ్రజ్యోతిలో వార్తా కథనం ప్రచురించడంతో అధికారులు స్పందించారు. స్వయంభేశ్వరస్వామి ఆలయం వద్ద ప్లాంటుకు మరమ్మతులు చేసి ప్రజలకు శుద్ధిజలాన్ని సరఫరా చేస్తున్నారు. బస్టాండులోని మరో ఆర్వో ప్లాంట్, ఇరికిపెంటలో ఆర్వో ప్లాంట్లకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## పీఎంఏవై గృహాలకు దరఖాస్తు చేసుకోండి

సోమల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పీఎంఏవై గృహాలకు అర్హులైన లబ్దిదారులు ఈనెల 30వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని హౌసింగ్ ఏఈ మణికంఠ తెలిపారు. శనివారం పాయలగుట్ట ఎస్టీ కాలనీలో నిర్మాణం జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలతో మండల అధికారుల పర్యవేక్షణలో 14 ఇళ్లను లబ్ధిదారులే పనులు చేపట్టాలనే ప్రత్యేక ఉత్తర్వులతో పురాతన ఇంటికి రూ.1.50 లక్షలు మంజూరు చేశారు. తొలి విడతగా రూ. 75 వేలు లబ్ధిదారుల ఖాతాలకు జమచేశారు. కార్యక్రమంలో కార్యదర్శి మేనక, హౌసింగ్ గణేష్ పాల్గొన్నారు.

## చెన్నకేశవస్వామికి అభిషేక పూజలు

సోమల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సోమల పంచాయతీ చెన్నయ్యగారిపల్లెలో కొలువుదీరిన చెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం భక్తులు అభిషేక పూజలు ఘనంగా జరిపారు. ఈక్రమంలోనే ఆలయంలోని మూలవిరాట్‌లకు విశేష పుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించారు. సోమల, చెన్నయ్యగారిపల్లె, దిడ్డివారిపల్లె, కరకమంద, నడింపల్లె, సూరయ్యగారిపల్లె గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సదుం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొంగివారిపల్లె గ్రామం రాజీవ్ నగర్‌లో నూతనంగా నిర్మించిన సీతారాముల ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. సీతారాముల వారి విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ , మహాకుంభాభిషేకం, సర్వదర్శనం అనంతరం సీతారాముల కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, సర్పంచ్ నారాయణ రెడ్డి, ఆలయ అర్చకులు భాస్కర స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణపై ర్యాలీ



గంగినేపల్లెలో విద్యార్థుల ర్యాలీ

బైరెడ్డిపల్లె, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగినేపల్లె ప్రాథమిక పాఠశాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో అరుణశ్రీ, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యం



విద్యాసాగర్ నాయుడికి నియామకపత్రం అందజేస్తున్న ఎన్నికల పరిశీలకులు రామకృష్ణమాచారి



చౌడేపల్లె: గ్రామ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న పరిశీలకుడు తదితరులు



సోమల: మోహన్ నాయుడిని సన్మానిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడు

కల్లూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు రామనాథంనాయుడు, టీడీపీ ఎన్నికల పరిశీలకుడు రామకృష్ణమాచారి తెలిపారు. పులిచెర్ల మండలంలోని గడ్డంవారిపల్లి, మంగళంపేట, నన్నూరివారిపల్లి, ఎల్లంకివారిపల్లి, పోశంవారిపల్లి, కావేటిగారిపల్లి, కమ్మపల్లి, కల్లూరు, రేణుమాకులపల్లి, పాళెం, వెంకటదాసరపల్లి, పులిచెర్ల పంచాయతీల్లో శనివారం టీడీపీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీలో అనేక పదవులు ఉన్నాయని, అందరికీ సముచిత స్థానం దక్కుతుందని తెలిపారు. టీడీపీ నాయకులు ఆనందనాయుడు, ముల్లంగి వెంకటరమణ, సుబ్బారెడ్డి, ధనంజయనాయుడు, మురళీధర్‌నాయుడు, కుమార్‌రెడ్డి, పలుకూరి ధన, గోవిందయ్య, నజీర్, లోకేష్, మహేష్, గోపినాయుడు, చెన్నుపాటి ధన, నరేంద్రచౌదరి, వెంకట్రామానాయుడు, రమేష్, నాగరాజనాయుడు, రవీంద్రారెడ్డి, శంకర్, దేవ, సురేష్‌నాయుడు, సురేంద్ర, గిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

● **సోమల:** సోమల మండలంలోని 15 పంచాయతీల్లో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమల గ్రామ కమిటీ అధ్యక్షులుగా వరదం మహేంద్రకుమార్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి పార్థసారధి, ఇరికిపెంట గ్రామకమిటీ అధ్యక్షుడిగా వై. మోహన్‌నాయుడు, కందూరు అధ్యక్షుడిగా పోతబోలు శ్రీనివాసులు, నెల్లిమంద అధ్యక్షుడిగా సతీశ్ నాయుడు, తమ్మినాయనపల్లె కమిటీ అధ్యక్షుడిగా వరాలురెడ్డి, కామిరెడ్డివారిపల్లె అధ్యక్షుడిగా ధర్మయ్య, వల్లిగట్ల అధ్యక్షుడిగా రామకృష్ణ, పెద్దఉప్పరపల్లె అధ్యక్షుడిగా ఉమాపతినాయుడు, ఆవులపల్లె అధ్యక్షుడిగా వేణుగోపాల్ నాయుడు, 81 చిన్నఉప్పరపల్లె అధ్యక్షుడిగా వెంకట్రామయ్య, ఎస్.నడింపల్లె అధ్యక్షుడిగా మునిచంద్ర లను ఎన్నుకోవడంతో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీనివాసులు నాయుడు, మోహన్‌నాయుడు, శివశంకర్ తదితరులు సన్మానించారు.

● **చౌడేపల్లె:** టీడీపీని గ్రామ స్థాయి నుంచి పటిష్ఠ చేయడం కోసమే నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు పరిశీలకుడు పాల ఏకరి కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కందూరి నాగేశ్వర నాయుడు అన్నారు. శనివారం దిగువపల్లె పంచాయతీ అధ్యక్షుడిగా నాగభూషణ్, ఉపాధ్యక్షుడిగా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పవన్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సింగిల్ విండో ఛైర్మన్ పగడాల హరిప్రసాద్, మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, టీడీపీ నాయకులు గువ్వల రమేష్‌రెడ్డి, లక్ష్మీపతిరాజు, ప్రదీప్‌రాజు, పార్థ సారధి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంచమితీర్థం ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ

తిరుచానూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా విశేష ఘట్టమైన పంచమితీర్థం ఈనెల 25వ తేదీన జరుగనుంది. అమ్మవారి పుష్కరిణి పద్మసరోవరంలో జరిగే ఈ ఉత్సవానికి వివిధ రాష్ట్రాల నుంచి లక్ష మందికి పైగా భక్తులు వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా టీటీడీ, పోలీసు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. శనివారం అమ్మవారి ఆలయ మాడవీధులతోపాటు పుష్కరిణిని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. పంచమితీర్థం విజయవంతానికి అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని జేఈవో వీరబ్రహ్మం సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలిప్పించండి

● భువనేశ్వరికి గెస్ట్ లెక్చరర్ల విన్నపం

కుప్పం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఏడాదిగా తమకు రావాల్సిన జీతాలను ప్రభుత్వం నుంచి వెంటనే విడుదల చేయించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల అతిథి అధ్యాపకులు భువనేశ్వరికి విన్నవించారు. కుప్పం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిని శనివారం వారు కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 372 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 4200 మంది అతిథి అధ్యాపకులు ఉన్నారన్నారు. వీరందరికీ సంవత్సర కాలంగా జీతాలు విడుదల కాకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లి వెంటనే జీతాలు విడుదల చేయించాని కోరారు. అలాగే వారి వేతనాలు పెంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అతిథి అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు ఆర్.కుమార్, ప్రధాన కార్యదర్శి సి.రజనీకాంత్, దయ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేగేటు వద్ద ఇరుక్కున్న సిమెంటు లారీ



నగరి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని ఏకాంబరకుప్పం రైల్వేగేటు దాటుతూ సిమెంటు లారీ రైల్వే క్రాసింగ్ హైట్ గేజ్ వద్ద ఇరుక్కు పో యింది. దీంతో గేటు వద్ద వాహనాలు ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో కి.మీ దూరం వరకు రోడ్డుపై వాహనాలు ఆగిపోయాయి. రోడ్డులో ఒక పక్కగా ఉన్న పల్లపు ప్రాంతం వైపు వాహనాన్ని దింపి అతికష్టం మీద హైట్‌గేజ్‌ని దాటించారు. ఆ తర్వాత ట్రాఫిక్ సమస్య తీరింది.

## రాజ్యహింసపై న్యాయవిచారణ జరపాలి

తిరుపతి(ఆటోనగర్), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో నక్సల్స్‌ను అరెస్ట్ చేసిన అనంతరం బూటకపు ఎన్‌కౌంటర్లు చేసి చంపిన ఘటనలపై న్యాయవిచారణ జరపాలని వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బైరాగిపట్టెడలోని సీపీఐ కార్యాలయంలో శనివారం బూటకపు ఎన్‌కౌంటర్లపై రౌండ్ టేబుల్ సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎ.రామానాయుడు(సీపీఐ), వి.నాగరాజు(సీపీఎం), పి.అంజయ్య(ఆర్‌పీఐ), వెంకటరత్నం(సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ)లు పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి దారులకు అడవులు అప్పగించడానికి నక్సల్స్‌ను ఏరివేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. హిడ్మాను హతమార్చిన అనంతరం మరింతగా రెచ్చిపోయి అడ్డుతగిలిన గిరిజనులను కూడా బూటకపు ఎన్‌కౌంటర్లు చేసి చంపుతోందన్నారు. హిడ్మాను చంపిన తీరుపై సమగ్ర న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# మాక్ అసెంబ్లీకి ఎనిమిదిమంది జిల్లా విద్యార్థులు

చిత్తూరు సెంట్రల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఈ నెల 26న అసెంబ్లీ ఆవరణలో పాఠశాల విద్యాశాఖ నిర్వహించే మాక్ అసెంబ్లీకి జిల్లా నుంచి ఎనిమిదిమంది విద్యార్థులు వెళ్లనున్నారు. స్టూడెంట్ అసెంబ్లీలో పాల్గొనేందుకు నియోజకవర్గానికి ఒక విద్యార్థి చొప్పున ఒకరిని ఎంపిక చేయగా చిత్తూరు నియోజవర్గం నుంచి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేయడంతో మొత్తంగా జిల్లా నుంచి ఎనిమిది మంది విద్యార్థులు మాక్ అసెంబ్లీలో 'అధ్యక్షా' అనేందుకు సిద్ధమయ్యారు. వీరిలో నలుగురు అబ్బాయిలు, నలుగురు అమ్మాయిలు ఉన్నారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంచడమే ప్రభుత్వ ఉద్దేశం. స్టూడెంట్ అసెంబ్లీని ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఎమ్మెల్యేలు వీక్షించనున్నారు. అనంతరం విద్యార్థులు అసెంబ్లీ హాలును సందర్శించి సీఎంతో గ్రూప్ ఫోటో దిగనున్నారు. కాగా మాక్ అసెంబ్లీలో జిల్లా విద్యార్థులు వారి నియోజకవర్గంలోని సమస్యలు ప్రస్తావించేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చారు. ప్రొటెం స్పీకర్, ఆపై స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ఎలా జరుగుతుంది. ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా జిల్లా విద్యార్థులు ఎంపికైతే ఎలా వ్యవహరించాలి, జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయం, బిల్లులపై చర్చ, వాటి ఆమోదం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతేగాకుండా అసెంబ్లీ నిర్వహణ సమయంలో మాక్ ఎమ్మెల్యేలు సభను ఎలా గౌరవించాలి, ఏ విధమైన భాషా ప్రయోగాలు చేయాలి, ప్రతి పలుకులో ఎలాంటి మెళకువలు పాటించాలనే విషయాలపై శిక్షణ ఇచ్చారు.

**జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులు**

| నియోజకవర్గం | విద్యార్థి పేరు | తరగతి | చదివే పాఠశాల |
|---|---|---|---|
| నగరి | ఎస్.కే.విజయకుమార్ | టెన్త్ | జెడ్పీహెచ్ఎస్, తడుకు |
| పుంగనూరు | పి.నిఖిల్ | టెన్త్ | జెడ్పీహెచ్ఎస్, రొంపిచెర్ల (బా) |
| జీడీ నెల్లూరు | టి.లిఖిత | టెన్త్ | జెడ్పీహెచ్ఎస్, కాలేపల్లి |
| చిత్తూరు | ఎన్.ప్రియదర్శిని | టెన్త్ | జీహెచ్ఎస్, చిత్తూరు |
| పూతలపట్టు | ఎస్.సింధు | టెన్త్ | జెడ్పీహెచ్ఎస్ అరగొండ (జి) |
| పలమనేరు | ఎ.విష్ణువర్ధన్ | నైన్త్ | జెడ్పీహెచ్ఎస్, కొలమాసినపల్లి |
| కుప్పం | బి.నేత్రావతి | టెన్త్ | జెడ్పీహెచ్ఎస్, గుడుపల్లి |
| చిత్తూరు | ఎ.గౌతమ్ | టెన్త్ | ఎంసీహెచ్ఎస్, గాండ్లపల్లి |

## 28 వరకు తిరుపతి - హిస్సార్ ప్రత్యేక రైళ్ల పొడిగింపు

తిరుపతి(సెంట్రల్), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తిరుపతి - హిస్సార్ మధ్య నడుస్తున్న వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను డిసెంబరు 28వ తేదీ వరకు పొడిగిస్తూ దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ.శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్న ఈ ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి బుధవారమూ తిరుపతి నుంచి, ప్రతి ఆదివారమూ హిస్సార్ నుంచి బయలుదేరుతాయి. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రవికుమార్ ఆస్తులపై ఏసీబీ ఆరా

**రిజిస్ట్రేషన్ కార్యాలయాల నుంచి వివరాలు తెప్పించే పనిలో అధికారులు**

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): టీటీడీ పరకామణి చోరీ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రవికుమార్ ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. అతని ఇళ్లు, వ్యాపార లావాదేవీలు, స్థిర, చరాస్తులకు సంబంధించిన వివరాలు సేకరించే పనిలో ఉన్నారు.తిరుపతి, చంద్రగిరి,విజయవాడ,హైదరాబాద్, తమిళనాడులోని చెన్నైతోపాటు మరో ఐదు ప్రాంతాల్లో, కర్ణాటకలోని ధార్వాడ్, హంబీ, బెంగళూరుల్లో భారీఎత్తున ఆస్తులను గుర్తించినట్లు తెలుస్తోంది.ఈ ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు సేకరించే పనిలో ఏసీబీ అధికారులు ఉన్నారు. భూములు, ప్లాట్లు, మామిడి తోపులు, అపార్టుమెంట్లు, విల్లాలు, ఇతర చరాస్తులు ఎవరి పేర్లతో ఉంచాడు? బినామీలు ఎవరు? ఇతని వెనుక వుండి కథ నడిపించిన సూత్రధారులు ఎవరు అనే వివరాలు సేకరిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల నుంచి డాక్యుమెంట్లు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

**రేపటి నుంచి పునఃవిచారణ**

పరకామణి కేసు వారం రోజుల విరామం తర్వాత సోమవారం నుంచి పునఃప్రారంభం కానుంది. హైకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ డీజీ నేతృత్వంలో ప్రస్తుత దర్యాప్తు అధికారులతో పాటు అదనంగా మరో 10 మంది సీఐ, ఎస్ఐలను విచారణ నిమిత్తం నియమించారు. రవికుమార్‌తో పనిచేసిన సిబ్బందితో పాటు కొంతమంది టీటీడీ పెద్దలను తిరుపతి పద్మావతి అతిథిగృహంలో విచారించనున్నారు. మాజీ సీవీఎస్వో నరసింహ కిషోర్‌ను కూడా విచారించే అవకాశముంది.

## సాహితీ హృదయం పుస్తకావిష్కరణ



తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖ సెనేట్‌హాల్లో 'బెజవాడ గోపాలరెడ్డి సాహితీ హృదయం' పుస్తకావిష్కరణ కార్యక్రమం చేపట్టింది. రెక్టార్ అప్పారావు, మాజీ వీసీ రామ్మూర్తి పుస్తకావిష్కరణ చేశారు. స్వాతంత్ర్య యోధుడుగా, సీఎంగా, గవర్నర్‌గా, కేంద్రమంత్రిగా, రచయితగా బహుముఖ ప్రతిభాశాలీగా బెజవాడ గోపాలరెడ్డి నిలిచారన్నారు. ఈ అంశాలతో పుస్తకం రాసిన విశ్రాంతాచార్యులు కె. మహాలక్ష్మమ్మను అభినందించారు. సభను ప్రొఫెసర్ ఆర్. రాజేశ్వరమ్మ, విశ్రాంతాచార్యులు జి. దామోదర నాయుడు నిర్వహించారు. పుస్తక సమీక్షను డిప్యూటీ కలెక్టర్ సుబ్రమణ్యేశ్వర రెడ్డి చేశారు. సభలో బ్రహ్మానంద రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, రఘుపతి మాట్లాడారు. పలువురు ఆచార్యులు, అతిథి ఉపన్యాసకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'పరకామణి' పిటిషనర్‌కు 24 గంటల పోలీసు భద్రత

**హైకోర్టు ఆదేశంతో తిరుపతి పోలీసుల చర్యలు**

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): టీటీడీ పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవాడాన్ని తప్పు పడుతూ హైకోర్టులో కేసు వేసిన జర్నలిస్టు మాచర్ల శ్రీనివాసులుకు భద్రత కల్పించేందుకు తిరుపతి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఆయనకు తగిన భద్రత కల్పించాలని తిరుపతి జిల్లా ఎస్పీని హైకోర్టు ఆదేశించడంతో అలిపిరి సీఐ రాంకిషోర్ శనివారం శ్రీనివాసులు ఇంటిని పరిశీలించారు. ఆయన ఇంట్లోని సీసీ కెమెరాలను పోలీసుస్టేషన్‌కు అనుసంధానం చేశారు. బీట్ బుక్ ఏర్పాటు చేశారు. బ్లూకోల్ట్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇంటి వద్ద 24 గంటలు పోలీసు నిఘా ఉంటుందని సీఐ వివరించారు. పరకామణి చోరీ ఘటనపై సీఐడీ విచారణకు ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో వ్యాజ్యం వేసిన తనకు బెదిరింపులు వస్తున్నాయని, భద్రత కల్పించాలని కోరుతూ ఈనెల 15న వినతి సమర్పించినా పోలీసుల నుంచి ఎలాంటి స్పందనా లేదని జర్నలిస్ట్ ఎం.శ్రీనివాసులు హైకోర్టును ఆశ్రయించారు. కేసు దర్యాప్తు ముగిసేవరకు భద్రత కల్పించేలా పోలీసులను ఆదేశించాలని కోరారు. ఈ వ్యాజ్యం శనివారం విచారణకు వచ్చింది. ఈ కేసులో సాక్షులు, నిందితుడికి భద్రత కల్పించాలని సీఐడీ డీజీని హైకోర్టు ఆదేశించిందని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాయిరోహిత్ వాదనలు వినిపించారు. ఈ మేరకు ఎస్పీని ఆదేశించాలని కోరుతూ సీఐడీ డీజీ రాష్ట్ర డీజీపీకి లేఖ రాశారన్నారు. సాక్షుల జాబితాలో పిటిషనర్ పేరు కూడా ఉందని వివరించారు. దీంతో కేసు దర్యాప్తు ముగిసే వరకు పిటిషనర్‌కి తగిన భద్రత కల్పించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు అర్బన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌లో ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హత కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీల అభ్యర్థుల నుంచి ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ సంక్షేమాధికారి రబ్బాని బాష తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 25వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.దరఖాస్తులను జిల్లా సంక్షేమశాఖ కార్యాలయం, కలెక్టరేట్‌లో ఇవ్వాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి డిసెంబరు 5న స్క్రీనింగ్ పరీక్ష ఉంటుందని, అందులో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ఆధారంగా విజయవాడలో శిక్షణ ఇస్తారన్నారు. దరఖాస్తులు చేసుకునే వారు టెన్త్, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితా, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఫొటోలను జత చేసి అందించాలన్నారు. వివరాలకు 9177429494 నెంబరును సంప్రదించాలని కోరారు.

## టాస్క్‌ఫోర్సు ఏఎస్పీ బాధ్యతల స్వీకరణ



మంగళం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్‌ఫోర్సు ఏఎస్పీగా కులశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన తిరుపతి ఏఎస్పీ(శాంతిభద్రతలు)గా పనిచేశారు. టాస్క్‌ఫోర్సుకు అటాచ్ చేయడంతో టాస్క్‌ఫోర్సు హెడ్, ఎస్పీ సుబ్బరాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. టాస్క్‌ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్‌తో సమావేశమయ్యారు.

## తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి


తిరుపతి రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవీన్ కుమార్

తిరుపతి(సెంట్రల్), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనుల్లో వేగం పెంచాలని ఇండియన్ రైల్వే కోచింగ్ విభాగం ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవీన్‌కుమార్ కింది స్థాయి అధికారులను ఆదేశించారు. తిరుపతి పర్యటనలో భాగంగా శనివారం తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. టెండర్ ఒప్పందం మేరకు నిర్ణయించిన గడువు లోపు పనులు ఎందుకు పూర్తి చేయలేదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అంతకుముందు ఆధునిక స్టేషన్ ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూశారు. ఈ కార్యక్రమంలో జోనల్ చీఫ్ ఇంజనీర్ కె.సూర్యనారాయణ, నిర్మాణాల విభాగం అధికారులు శ్రీనిభాష్, జి.వామనమూర్తి, సీనియర్ డీవోఎం శ్రావణకుమార్, స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ, ఎస్ఎంఆర్ డాక్టర్ కె.చిన్నపరెడ్డి, దరూరు ప్రభాకర్, మాధవరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## భారత్- ఆఫ్రికా దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలి

● ఎస్వీయూ వీసీ నరసింగరావు ఆకాంక్ష



సభలో మాట్లాడుతున్న ఎస్వీయూ వీసీ నరసింగరావు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : భారత్ - ఆఫ్రికా దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఎస్వీయూ వీసీ నరసింగరావు పేర్కొన్నారు. యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం గతంలో చేపట్టిన భారత్ - ఆఫ్రికా సంబంధాలు అంశంపై సదస్సులో సమర్పించిన పరిశోధనా పత్రాలకు సంబంధించిన పుస్తకాన్ని శనివారం వర్సిటీ శ్రీనివాసా ఆడిటోరియంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ నరసింగరావు మాట్లాడుతూ.. ఇరు దేశాల మధ్య శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాభివృద్ధిలో పరస్పర సహకారం ద్వారా యువతలో నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని చెప్పారు. ఆఫ్రికా దేశాలైన ఇథియోపియా, ఎడిత్రియా వంటి దేశాల్లో మన భారతీయులు ఎంతో మంది అధ్యాపకులుగా పనిచేయడం గర్వకారణమన్నారు. అలాగే ఆఫ్రికా దేశ విద్యార్థులు అనేక మంది మన దేశంలోని యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. పుస్తక సంపాదకులు బీవీ మురళీధర్, ప్రొఫెసర్ స్టాన్లీ జయకుమార్, ఉప సంపాదకులు డాక్టర్ ఐఎస్ కిషోర్, డాక్టర్ ఐ. సుబ్రమణ్యం, డాక్టర్ కెఎస్ కన్నన్, డాక్టర్ బి. నాగరత్నంరెడ్డి, వర్సిటీ కల్చరల్ అఫైర్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, డాక్టర్ కల్యాణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత కలెక్టరేట్‌కు పటిష్ఠ భద్రత

చిత్తూరు కలెక్టరేట్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వందేళ్లకు మించి చరిత్ర కలిగిన చిత్తూరు పాత కలెక్టరేట్ ప్రాంగణంలో భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. ప్రైవేటు వ్యక్తుల రాకపోకలు, ఇతరుల వాహనాల పార్కింగ్‌పై నిషేధం విధించాలని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో డీఆర్వో మోహన్ కుమార్ అధ్యక్షతన పాత కలెక్టరేట్ సుందరీకరణపై కమిటీ ఏర్పడింది. జిల్లా ఆడిట్ అధికారి కృష్ణారెడ్డితో పాటుపాత కలెక్టరేట్‌లోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పనివేళలు ముగిసిన తరువాత పాత కలెక్టరేట్ ప్రధాన గేటును మూసివేయాలని, ఇందుకోసం నైట్ వాచ్‌మెన్‌ను నియమించాలని నిర్ణయించారు. ప్రైవేటు వ్యక్తుల వాహనాలను అనుమతించరాదని నిర్ణయించారు. రాత్రి వేళల్లో పోలీసుగస్తీని ఏర్పాటు చేసి మందుబాబులు రాత్రి వేళల్లో ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖకు సూచించారు. ప్రాంగణంలోని నెలల తరబడి పేరుకుపోయిన చెత్తా చెదారాలను తొలగించాలని మున్సిపల్‌శాఖ అధికారులను కోరారు.

## బల్లలో జంట ఏనుగుల బీభత్సం

రామకుప్పం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం బల్ల అటవీ సమీప పొలాల్లో శనివారం రాత్రి జంట ఏనుగులు బీభత్సం సృష్టించాయి. అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో ననియాల అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు బల్ల అటవీ ప్రాంతంలోని లక్ష్మీపురం, ఏగుట్ట గ్రామాల సమీపంలోకి ప్రవేశించాయి. అక్కడి వరి, రాగి పంటల్లో తిరుగుతూ బీభత్సం సృష్టించాయి. పంటలను ధ్వంసం చేయడమే కాకుండా వరికుప్పలను చిందరవందర చేసి నేలపాలు చేశాయి. అటవీ అధికారులు, ట్రాకర్లు టపాకాయలు పేల్చుతూ వాటిని అడవిలోకి తరిమేశారు. ప్రస్తుతం అవి కుప్పం మండల పరిధి నాయానూరు సమీపంలోని దిబ్బరేవుల అటవీప్రాంతంలో ఉన్నట్లు అటవీ అధికారులు తెలిపారు. అవి తిరిగి రామకుప్పం మండల అటవీ ప్రాంతంలోకి వచ్చే అవకాశాలున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రాత్రిళ్లు ఎవరూ పొలాల వైపు వెళ్లరాదని సూచించారు.



ఏనుగులు తొక్కేసిన వరిపైరు, ధ్వంసం చేసిన వరికుప్ప

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి -9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

**CHANGE OF NAME**
I, MAGDUM SAHEERA, W/o MAGDOOM JAKEER, residing at DNo. 27-135/3A, Ubedulla Compound, Punganur Mandal, Chittoor Dist -517247, AP, hereby declare that I have changed my name from MAGDOOM SHAHIRA to MAGDUM SAHEERA. Henceforth, I shall be known as MAGDUM SAHEERA for all purposes.
AJT -1860

**WANTED**
Wanted Chemist (Male) B.Sc., Chemistry / B. Pharmacy M/S Coastal Laboratories, AKKAMPETA Post, Tada(M),Cell: 70133 32427.info@coastal-labs.com.
AJT -X

**కంప్యూటర్లు / ల్యాప్‌టాప్స్**
కొత్త కంప్యూటర్లు / సెకండ్స్ కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్ అమ్మబడును. పాతవి అప్‌గ్రేడ్, సర్వీసింగ్ చేయబడును. ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు 50% ఇన్‌స్టాల్‌మెంట్స్. పాతవి ఎక్స్ఛేంజి. సంప్ర:S.V. కంప్యూటర్స్, తిరుపతి, సెల్: 83318 57429.
AJT -1801

**WANTED**
మీరు 10th క్లాస్ పాస్ అయి ఉన్నారా! అయితే LIC భీమాసఖీ (జీతం+ కమీషన్) కొరకు సంప్రదించండి. AKCS రెడ్డి, LIC of India, Tirupati. Cell:90599 19948
AJT - 1841

**PLOT FOR SALE**
శ్రీకాళహస్తి, తొండమనాడు దగ్గర తుడ అప్రూవల్ ప్లాట్లు పూర్తి డెవలప్‌మెంట్‌తో అన్ని డాక్యుమెంట్లతో అమ్మబడును. సెల్: 95027 76981.
AJT -240245

**PLOT FOR SALE**
తిరుపతి Airport కు 5KM దూరంలో & శ్రీనివాస మంగాపురం గుడి ప్రక్కన 100 అడుగుల రోడ్డుకు తక్షణ గృహ నిర్మాణమునకు ఇండ్ల ప్లాట్లు అమ్మబడును. సెల్: 83090 97277.
AJT - 1854

**బంగారం కొనబడును**
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 257565

**PASSPORT MISSING**
I, K.S.Prudhvi Raj S/o. K.Siddaiah aged about 33 years residing at Pagadalavari Palli, Pulicherla Mandal, Chittoor district, A.P lost passport while travelling near M.R.Palli Junction, Tirupati at Tirupati RPO. Despite my best efforts, I could not trace it and lodged a report through Tirupati SVU Campus Police station.. If anybody finds the document, kindly return it to the same following address. Pagadalavari Palli, Pulicherla Mandal, Chittoor district, A.P., Cell: 9100416121, 7670886602
AJT -1076

**CHANGE OF NAME**
I, JANGA SUSHUMA (Old Name) W/o JANGA KARUNAKAR REDDY, R/o.3-45, THAMBIREDDYGARIPALLI VL, ELLAMANDA PO, YERRAVARIPALEM MDL, TIRUPATI Dt. AP-517214. I changed my name to JANGA SUSHMA (New Name) W/o JANGA KARUNAKAR REDDY. Henceforth I will be known as JANGA SUSHMA (New Name).
AJT -1861

**NEUROLOGIST**
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 246302

**WANTED**
Wanted Pre-Primary Teachers and Watchmen Fluency in English is must . Salary up to 20k, Watchmen up to 15k.RTS Olympiad School, Mangalam TPT- 93923 22270, 78931 13557.
AJT - 2380

**కావలెను**
ప్రముఖ సోలార్ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. అర్హత: ITI ఇంటర్/ డిప్లొమా/ డిగ్రీ (పాస్/ఫెయిల్) విద్యార్థులు పార్ట్‌టైమ్‌గా కూడా చేసుకోవచ్చు వేతనం : కమీషన్ ఆధారంగా. సంప్ర:8977759977, 9618209171
AJA-257570

**FLAT FOR SALE**
★ తిరుపతి, మంగళం రోడ్‌లో RTO ఆఫీసు ఐవతల లో, విష్ణు హోమ్స్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం:104, 3BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు. కార్ పార్కింగ్, ఈస్ట్ ఫేసింగ్, సంప్ర: Ph:8142084239
AJH-597

**PLOT FOR SALE**
టయోటా షోరూం (చెన్నై హైవేకి) ప్రక్కన 40 అ: రోడ్డుకు వైకుంఠపురం రియల్ ఎస్టేట్ నందు ప్లాట్‌నెంబర్ 545 వెస్ట్ ఫేసు 56.5X30 (47 అం:లు) TUDA అప్రూవల్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 78400 002131, 94907 73654.
AJT -1859

**WANTED**
Wanted:IT Support,Dip/B.Sc/ B.Tech, Experience Minimum 3 years in Hardware & Networking, Application trouble shooting, SQL and Cloud basics. S.V. ARVIND EYE HOSPITAL, TIRUPATI. Cell: 89395 67371.
AJT -1858

**FLAT FOR SALE**
55 Lakhs , 2BHK, East Face, Postal Colony, Tirupathi. (Wood work + GST + Registration Extra). Cell: 96422 99369, 70957 01056.
AJT - 1754

**LEASE / RENT**
తిరుపతి, చెర్లోపల్లి వద్ద HP పెట్రోల్ బంక్ ఎదురుగా 45x55 కొలతలుగల Godown అద్దెకి ఇవ్వబడును. సంప్ర. : 94400 78441, 97097 97972
AJT - 1855

**CHANGE OF NAME**
I, M KANTHAMMA (old Name) w/o MADDIPATLA CHINNA REDDAPPA, R/o 45/56, Sayannagaripalli, T Sundupalli, Annamayya Dt Ap. I Changed My Name To MADDIPATLA LAKSHMIKANTHAMMA, W/O MADDIPATLA CHINNA REDDAPPA, Henceforth, I Will Be Known As MADDIPATLA LAKSHMIKANTHAMMA
Ajc-258648

**CHANGE OF NAME**
I, MADDIPATLA CHINNA REDAPPA (old Name) s/o M SIDDAIAH, R/o 45/56, Sayannagaripalli, T Sundupalli, Annamayya Dt Ap. I Changed My Name To MADDIPATLA CHINNA REDDAPPA, S/O M SIDDAIAH, Henceforth, I Will Be Known As MADDIPATLA CHINNA REDDAPPA
Ajc-258648

**పాఠకులకు ముఖ్యగమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

## నారా భువనేశ్వరికి చీర, సారె



కుప్పంలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి నగరికి చెందిన రామానుజన్ చలపతి, లత చీర, సారె అందించారు. -నగరి

## మైనార్టీ పాఠశాలకు గీజర్ల పంపిణీ



విద్యార్థినులతో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్




చిత్తూరు అర్బన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఏపీ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలోని బాలికల కోసం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తన సొంత నిధులతో రెండు గీజర్లను పంపిణీ చేశారు. శనివారం ఆయన పాఠశాలను సందర్శించారు. అక్కడి సౌకర్యాలపై హెచ్ఎం శోభతో మాట్లాడారు. ప్రస్తుతం అద్దె భవనంలో నడుస్తున్న పాఠశాలను కణ్ణన్ పాఠశాల భవనాల్లోకి మార్చేందుకు విద్యాశాఖ మంత్రి లోకేశ్, కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో మాట్లాడుతానని వివరించారు. ఎమ్మెల్యేతో పాటు చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు పాల్గొన్నారు.

## కూలీల సంఖ్య పెంచండి



మాట్లాడుతున్న ఉపాధి హామీ పీడీ రవికుమార్

శ్రీరంగరాజపురం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఉపాధి హామీ పీడీ రవికుమార్ ఆదేశించారు. 49.కొత్తపల్లిమిట్ట సచివాలయంలో నిర్వహించిన ఉపాధి హామీ గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. పనుల కల్పనలో అధికారులు, రాజకీయ నాయకులు కూలీల పట్ల వివక్ష చూపరాదని పేర్కొన్నారు. ఏపీవో లలితకుమారి, సర్పంచ్ డిల్లెయ్య, పంచాయతీ కార్యదర్శి జోత్స్న, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దాతల సహకారం అవసరం



విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యంనాయుడు

గుడిపాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నిరుపేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరమని తహసీల్దార్ శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు పేర్కొన్నారు. శనివారం మండలంలోని చిత్తపార జడ్పీ హైస్కూలులో విద్యార్థులకు స్పిన్ మాస్టర్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు ప్రతాప్‌నాయుడు, టీడీపీ నాయకులు శరత్‌బాబు, రాజేష్, హరిప్రసాద్, బాలసుబ్రహ్మణ్యంయాదవ్, రవినాయుడు, గుర్రప్పనాయుడు, గోవింద్‌గౌడ్, ఎంఈవో గణపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఆసరా



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

నింద్ర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. శనివారం నింద్ర మండలానికి చెందిన 9 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. సుమా రు రూ.3 లక్షల 65 వేల చెక్కులను తిరుపతిలోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నింద్ర పీఏసీఎస్ ఛైర్మన్, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కార్యదర్శి విజయకుమార్, నగరి ఏఎంసీ డైరెక్టర్ రవిరాజు, నాయకులు దేవా, కృష్ణయ్య పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s Shriram Finance Ltd Chittoor Branch issues the following notice to the general public. My client intend to grant loan to **Sri A. Gayatri Devi W/o A. Sudharshan** residing at 4-1740, Durga Nagar Colony, Girimpeta, Girimpeta Po. Chittoor Dist. by mortgaging the below schedule mentioned property as security by way of Registered mortgaged. And As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice, otherwise matter objections will not bind on my client not bind on my client in the regard, **SCHEDULE OF THE PROPERTIES**: Chittoor District - Chittoor Sub District, Chittoor Mandal, Chittoor Municipality, 64 Iruvugramamam Village accounts of Sy. No. 188-5, Ac1.48 cents. The Site **Boundaries :** East : 33 Feet Road, West : Latha's Plot No.2, North : 25 Feet Wide Road, South : Land given freely to the Gayatri Devi of Plot No. 12. Within the measurements 3400 Sq. Feet or 377.77 Sq. yards. Any Deviation above details I am the Responsible Person under the Indian Stamp act Section 27 & 64. Iam the responsible person. This is not Assined Land.

Yours faithfully
**K. PRAVEEN,** B.Com., L.L.B. Advocate & Notary
Chittoor, Cell : 95501 34756

## మందుబాబులకు జరిమానా

చిత్తూరు అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనాలను నడిపిన వారికి కోర్టు జరిమానా విధించిందని ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ చెప్పారు. రెండు రోజులుగా నగరంలోని వివిధప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 8 మందిపై కేసు నమోదు చేశారు. శనివారం వారిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా జడ్జి ఉమాదేవి నిందితులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధించారు.

## పాళ్యంకొండలో కార్తీక దీపోత్సవానికి ఏర్పాట్లు

గుడిపాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రఘునాథపురంలో కొలువైన పాళ్యంకొండ ఆంజనేయస్వామి ఆలయంలో డిసెంబరు 3న కార్తీక దీపోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గుర్రప్పనాయుడు, వైస్ ఛైర్మన్ మోహన్, ట్రెజరర్ తారకరామ్, కమిటీ సభ్యులు 3న ఉద యం హనుమాన్ చాలీసా పఠనం నిర్వహించనున్నారు. సాయంత్రం కొండపై అఖండ దీపోత్సవం, 6 గంటలకు గిరి ప్రదక్షిణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## సనాతన ధర్మాన్ని పాటించండి

పాలసముద్రం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని పాటించాలని కర్ణాటక రాష్ట్రం ఉడిపి అడమారు మఠ ఉప పీఠాధిపతి ఈసప్రియ తీర్థస్వామీజీ అన్నారు. శనివారం మండలంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆయన భక్తులతో మాట్లాడారు. తమిళనాడులోని షోలింగర్‌లో ఉన్న పురాతన ఆలయమైన నరసింహస్వామి ఆలయ సందర్శన పర్యటనలో భాగంగా ఇక్కడ భక్తులతో హిందూ ధర్మం గురించి వివరించారు.

## 27న మొగిలిలో బహిరంగ వేలం

బంగారుపాళ్యం నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మొగిలి గ్రామంలో కొలువైన కామాక్షి సమేత మొగిలీశ్వరుడి ఆలయ ప్రాంగణంలో దుకాణాలు, పార్కింగ్, పాదరక్షకాలు, కొబ్బరి చిప్పల కోసం ఈ నెల 27వ తేదీ ఉదయం 11 గంటలకు బహి రంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త విజయకుమార్, ఈవో మునిరాజ శనివారం తెలిపారు. దుకాణాలు, పార్కింగ్, పాదరక్షలు, కొబ్బరి చిప్పలకు సంబంధించిన వేలంలో పాల్గొనే వారు రూ.1000లు డిపాజిట్ చెల్లించాలని, తలనీలాల వేలంలో పాల్గొనేవారు రూ.10 వేలు చెల్లించాలని తెలియజేశారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నగరి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): శంకర నేత్రాలయ, చెన్నై వారి నేతృత్వంలో మిషన్ ఫర్ విజన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించనున్నారు. విశ్వభారతి ఉన్నత పాఠశాలలో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య చికిత్సకు విచ్చేసే వారు తప్పని సరిగా ఆధార్‌కార్డు తీసుకు రావాలని, ఫోన్‌నెంబరు అందించాలని, తోడుగా ఒకరిని తీసుకురావాలని తెలియజేశారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారికి భోజన వసతి, రవాణా సౌకర్యం కల్పిస్తామని వివరించారు.

## పిడుగుపాటుకు యువకుడి మృతి

వెంకటగిరి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పిడుగుపాటుకు ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని యాతలూరు గ్రామానికి చెందిన రెట్టపల్లి మహేష్ (24) వ్యవసాయ కూలి పనులు చేస్తుంటాడు. ఇతడి భార్య అరుణ 9 నెలల గర్భిణి. శనివారం ఉదయం మహేష్ పొలం పనులకు వెళ్లాడు. మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో అక్కడ పనిచేస్తున్న వారితో కలిసి ఓ గుడిసెలో తలదాచుకున్నాడు. వర్షం తగ్గిందని బయటకు రాగానే ఓ పిడుగు మీద పడింది. దీంతో అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. పక్కనున్న కలవగుంట సురేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మహేష్ మృతితో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కొన్ని రోజుల్లో భార్య ప్రసవించనున్న తరుణంలో అతడు ప్రాణాలు విడవడం స్థానికులను కలచి వేసింది. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఫోన్‌లో మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. టీడీపీ నాయకులు పులికొల్లు రాజేశ్వరరావు, మంకు ఆనంద్, చలపతి, మురళీలు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందచేశారు.

## మొక్కుబడిగా పెనుమూరు మండల సమావేశం

పెనుమూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పెనుమూరు మండల సమావేశం శనివారం మొక్కుబడిగా నిర్వహించారు. సర్పంచులు, ఎంపీ టీసీ లు కొందరే హాజరయ్యారు. వచ్చిన వారు అభివృద్ధి, సమస్యలపై నోరు మెదపలేదు. అధికారులు తమ శాఖలలో ప్రభుత్వం చేస్తున్న పనులను, పథకాలను వివరించి ముగించారు. ఎంపీపీ హేమలత, ఎంపీడీవో నీలకంఠే శ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ దొరస్వామి, సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాసులు పాల్గొ న్నారు.

## 22వ ఓపెన్ బ్రిడ్జ్ చాంపియన్‌షిప్ ప్రారంభం

తిరుపతి(క్రీడలు), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆఫీసర్స్‌క్లబ్‌లో 22వ ఓపెన్ బ్రిడ్జ్ చాంపియన్‌షిప్ టోర్నీ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన శాప్ ఛైర్మన్ రవినాయుడు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, టోర్నీ ఆర్గనైజింగ్ సెక్రటరి రవీంద్ర, నరసింహారావు, నాగరాజు, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామస్వామి దేవస్థాన అభివృద్ధికి కృషిచేయండి

చిత్తూరు సిటీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధికి నూతన పాలక మండలి కృషిచేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. శనివారం స్థానిక రాముల గుడి వీధిలోని కోదండ రామస్వామి దేవస్థానం నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. అధ్యక్షుడుగా మధు నాయుడుతో పాటు మరో తొమ్మిది మంది బోర్డు మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలక మండలి సభ్యులపై ఎంతో నమ్మకంతో పదవులు ఇచ్చారన్నారు. కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానానికి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, జనసేన నేత ఆరణి కవిత పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న కోదండ రామాలయ నూతన కార్యవర్గ కమిటీ

## మౌలిక వసతులకు ప్రాధాన్యత : ఎమ్మెల్యే గురజాల

చిత్తూరు అర్బన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రజల మౌలిక వసతులైన రోడ్లు, వీధి దీపాలు, మురుగుకాల్వలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. శనివారం న గరపాలక సంస్థ పరిధిలోని 50వ వార్డులో పంచాయతీ ఆఫీస్ కార్యాలయం వద్ద రూ.9.95 లక్షలు, ఆర్అండ్‌బీ కాలనీలో ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల వద్ద రూ.10 లక్షలతో వ్యయంతో నిర్మించిన రోడ్లను మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నరసింహప్రసాద్, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, ఎంహెచ్‌వో లోకేష్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నాయకులు కాజూరు బాలాజీ, వెంకటేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

పాలసముద్రం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల ప్రజలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెనుమూరు మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మన్ అరుళ్‌నాథన్ కోరారు. శనివారం మండలంలోని అన్ని పంచాయతీలలో 2025-2026 సంవత్సరంలో చేపట్టవలసిన పనులను గుర్తించడానికి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రైతులు, ఉపాధి హామీ కూలీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండ్ల తోటల పెంపకం చేపట్టాలన్నారు. కూలీలు వంద రోజులు ఉపాధి పనులు చేసుకుని ఆర్థికంగా బలపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులు, కార్యదర్శి గుణశేఖర్, ఉపాధి హామీ ఇంజినీరింగ్ అసిస్టెంట్ రామ్మూర్తి, టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న అరుళ్ నాథన్

## దివ్యాంగుల అసెస్‌మెంట్ శిబిరానికి విశేష స్పందన

నగరి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు పరికరాలను అందించడానికి నిర్వహించిన ప్రత్యేక అసెస్‌మెంట్ శిబిరానికి విశేష స్పందన లభించింది. శని వారం పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్డీవో అనుపమ, నోడల్ అధికారి కిరణ్ ఈ క్యాంపు నిర్వహించారు. వృద్ధులు, దివ్యాంగులు 620 మంది వివిధ పరికరాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన వైద్య బృందం సభ్యులు వీరిని పరిశీలించి 108 మందిని అనర్హులుగా గుర్తించారు. వీరిలో 305 మంది వృద్ధులకు 1456 పరికరాలను, 207 మంది దివ్యాంగులకు, 403 పరికరాలను అందిస్తున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో వాణి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో, తదితరులు

## వ్యర్థాల నిర్వహణపై కార్మికులకు శిక్షణ

చిత్తూరు అర్బన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వివిధ రకాల వ్యర్థాల సేకరణ, నిర్వహణపై పారిశుధ్య కార్మికులు సరైన అవగాహన కలిగి ఉండాలని ఎంహెచ్‌వో డాక్టర్ లోకేష్ తెలియజేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం నగరపాలక కార్యాలయంలోప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వ్యర్థాల సేకరణలో పారిశుధ్య కార్మికులే కీలకమన్నారు. తడి, పొడిచెత్తతో పాటు ప్రమాదకర వ్యర్థాలను జాగ్రత్తలతో సేకరించాలన్నారు. కార్మికులు తగిన రక్షణ పరికరాలు వినియోగించాలన్నారు. పీపీఈ కిట్లను వినియోగించడం వల్ల కలిగే లాభాలను వివరించారు. చెత్త సేకరణపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

## గ్రామాలకు మంచిరోజులు

పెనుమూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ పట్టిందని టీడీపీ మండల అధ్యక్షులు రుద్రయ్యనాయుడు అన్నారు. శనివారం ఆయన చార్వాగానిపల్లి పంచాయతీ సీఎస్ అగ్రహారంలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు నాణ్యతతో వేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎమ్మెల్యే థామస్ చొరవతో అనేక అభివృద్ధి పనులు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు పరమేశ్వర్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి, శ్రీధర్, మాధవన్, బాబు, పరశురాం పాల్గొన్నారు.



సిమెంటు రోడ్డును పరిశీలిస్తున్న రుద్రయ్యనాయుడు

## ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబుకు సన్మానం

విజయపురం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): చిన్నతరహా పరిశ్రమల డైరెక్టరు (ఎంఎస్ఎంఈ) చినబాబును శనివారం మండలంలోని ఆలపాకానికి చెందిన టీడీపీ నాయకుడు శరవణ శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళియంబాకం సాగునీటి సంఘ అధ్యక్షుడు గాలి రమేష్ పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో నూతన విగ్రహ ప్రతిష్ఠ

పెనుమూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కలిగిరి పంచాయతీ ఓబయ్యగారిపల్లి గ్రామంలో విజయగణపతి దేవస్థానం నాగదేవత విగ్రహాల ప్రతిష్ఠ, గాలి గోపురం మహాకుంభిబిషేకంలో చిత్తూరు, పూతలపట్టు, చంద్రగిరి ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్, పులివర్తి నాని పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. జిల్లా అధ్యక్షులు సీఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబుతో పాటు టీడీపీ కార్యాలయ మేనేజరు యుగంధర్ ఇతర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్, పులివర్తి నాని

## ఘనంగా అంతర్ జిల్లా అండర్-14 హాకీ క్రీడా పోటీలు ప్రారంభం

చంద్రగిరి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో అంతర్ జిల్లా అండర్-14 హాకీ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 234 మంది బాలురు, 234 మంది బాలికలు పాల్గొంటున్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పులివర్తి నాని, శాప్ డైరెక్టర్ రజిని, ఎస్‌జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తిరాజు, డీఈవో కేవీఎస్ కుమార్, క్రీడా పోటీల పరిశీలకులు థామస్, డీవైఈవో ఇందిరాదేవి విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడా మైదానంలో జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండాను, క్రీడా జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడమే కాకుండా సముచిత గౌరవం కల్పిస్తుందన్నారు. హాకీ టోర్నమెంట్ కోసం 13 జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. చంద్రగిరిలో మినీ స్టేడియం నిర్మాణానికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాప్ డైరెక్టర్ రజిని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుందని, క్రీడాకారులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తూ, ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం బాలికల చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఎంఈవోలు లలితకుమారి, భాస్కర్‌బాబు, ఏఎంసీ ఛైర్మన్ గౌస్‌బాషా, టీడీపీ మండలాధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్‌రాయల్, సింగిల్‌విండో ఛైర్మన్ రాజులగారి వినోద్, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని, శాప్ డైరెక్టర్ రజిని

## అభయాంజనేయుడికి ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

శ్రీరంగరాజపురం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌పురం మండలం సింధురాజపురం గ్రామంలో కొలువైన అభయాంజనేయస్వామి ఆలయ ఐదో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక పూలతో అలంకరించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారికి ఆచార్య కృష్ణానందస్వామి, పుండరీకవరద స్వామి వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బాలాజీనాయుడు, ఆహ్వాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



భోజనం అందిస్తున్న దాతలు

వెదురుకుప్పం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కార్వేటినగరంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం పుత్తూరుకు చెందిన వేద వ్యాస ఫౌండర్ కరస్పాండెంట్ పి.బాలసరస్వతి వితరణతో వృద్ధులకు అన్నదానం చేశారు. అలాగే కేక్, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమ సూపర్‌వైజర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వన వేణుగోపాలుడికి క్షీరాభిషేకం

వెదురుకుప్పం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): దేవరగుడిపల్లె -ఆడారెడ్డిపల్లె సమీపంలో కొలువైన వన వేణుగోపాలస్వామికి శనివారం శాస్త్రోక్తంగా క్షీరాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఏర్పాట్లను ఆల య ప్రధాన కార్యనిర్వాహకులు శివకుమార్ పర్యవేక్షించారు.

## ఇంటర్న్‌షిప్‌పై అవగాహన సదస్సు

వెదురుకుప్పం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఇంటర్న్‌షిప్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణశారద సూచించారు. అలాగే పలువురు ప్రసంగించారు.

## ఇంటి నిర్మాణ మంజూరు పత్రాల పంపిణీ



నగరి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపల్ పరిధిలోని చింతల పట్టెడకు చెందిన 26, 27 వార్డుల్లో అర్హులైన లబ్ధి దారులకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-2 పథకం కింద ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలను టీడీపీ నాయకులు అందజేశారు. నగరి మున్సిపల్ టీడీపీ అధ్యక్షుడు గుణశేఖర్, కార్యదర్శి శ్రీనివాస్, మాదివన్నన్, శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సంతకాల సేకరణ

పూతలపట్టు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీ కరణను నిరసిస్తూ వైసీపీ జిల్లా లీగల్ అడ్వైజరీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణం వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు వైసీపీ నేత ఎంసీ విజయానంద రెడ్డి, వైసీపీ లీగల్ సెల్ నాయకులు సుగుణశేఖర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ చంద్ర శేఖర్, సూర్యప్రతాప్, జయకుమార్, చక్రవర్తి రెడ్డి, వాసుదేవరెడ్డి, వెంకటాచలపతిరెడ్డి, క్రిష్ణమూర్తి, లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న విజయానందరెడ్డి